సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం, 16, జూన్, 2026

మత్స్యగుండంలో యోగాసనాలు

సాక్షి,పాడేరు: ఆధ్యాత్మిక,పర్యాటక ప్రాంతం మత్స్యగుండంలో సోమవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ టి.నిశాంత,జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, ఐటీడీఏ సీవో ఆదిత్యవర్మలతో పాటు పలుశాఖల అధికారులు, స్థానిక అన్ని వర్గాల ప్రజలు యోగాసనాలు వేశారు.

న్యూస్‌రీల్

ఈదురు గాలులు, భారీ వర్షం

పాడేరులో కురుస్తున్న వర్షం

సాక్షి, పాడేరు: జిల్లాలో పాడేరుతో పాటు పలు మండలాల్లో సోమవారం భారీ వర్షం కురిసిం ది.మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడ డంతో పాడేరు వాసులు భయాందోళనలకు గురయ్యారు. అనంతరం రాత్రి 7గంటల నుం చి గంట పాటు కుండపోతగా వర్షంతో కురవ డంతో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది.

వచ్చే నెల 1న సింహగిరిపై వరదపాయసం

సింహాచలం: సింహగిరిపై ఉన్న వైకుంఠనాథుడి సన్నిధిలో జూలై 1న వరదపాయసం సేవ ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో జి.వెంకటరావు తెలిపారు. సింహగిరిపై మైక్రోటవర్‌కి వెళ్లే మార్గంలో ఉన్న వైకుంఠ నాథుడి సన్నిధి ప్రాంతాన్ని పరిశీలించారు. వరదపాయసం రోజు భక్తుల సౌకర్యార్థం చేయాల్సిన ఏర్పాట్లపై ఇంజినీరింగ్ అధికారు లకు సూచనలు చేశారు. సింహగిరిపై హిల్ టాప్ రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంకు ప్రాం తాన్ని, సమీపంలో నిరుపయోగంగానే ఉన్న గిరిజన గృహాలను, వైద్యశిల సౌకర్యార్థం నిర్మించనున్న రామానుజకూటం భవనం స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రణాళికపై ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను పరిశీలించారు.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి

మాట్లాడుతున్న అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ సోమినాయుడు

జి.మాడుగుల: పాఠశాలల్లో మౌలిక సదుపా యాల కల్పనపై హెచ్ఎంలు దృష్టి సారిం చాలని అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ కె. స్వామినాయుడు సూచించారు. స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో సోమవారం మన బడి- మన భవిష్యత్తు పై మోడల్ ప్రైమరీ స్కూళ్లు, సీఎంఎ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మం డలంలో పాఠశాలలకు మంజూరైన మౌలిక సదుపాయాల గురించి హెచ్ఎంలకు వివరిం చారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పాత్రు డు,డీఆర్‌పీ మార్తి, ఎంఈవో బాబూరావుప డాల్, ఎంఈవో-2 వెంకటరమణమార్తి, మం డల జంబిసిరింగ్ అధికారి మాణిక్యం,ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బాలరాజు,సీఆర్‌పీలు, పలు పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



కిన్నెర్లలో పశువుకు టీకాలు వేయిస్తున్న వైద్యాధికారి సాజన్యదేవి

చింతపల్లి: గిరిజన ప్రాంతంలో పశువుల మృ త్యువాత పడకుండా వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు లోతుగెడ్డ పశు వైద్యాధికారి సాజన్యదేవి తెలిపారు.సోమ వారం కొత్తపాలెం పంచాయతీ పరిధిలోగల కిన్నెర్ల గ్రామంలో పశువైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా 52 పశువులకు బ్లాక్ క్వార్టర్ వాక్సిన్ వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్లాక్ క్వార్టర్ ప్రాణాంతకమైన బాక్టీరియా సంక్రమణ వ్యాధి అని చెప్పారు. వ్యాధి ఆకస్మికంగా వ్యాప్తి చెంది పశువుల మరణానికి దారితీస్తుందన్నారు. వ్యాధి సోకిన పశువులకు జ్వరం,కుంటితనం లక్షణాలు కన్పి స్తాయని చెప్పారు. లక్షణాలను గుర్తించిన రైతులు వెంటనే చికిత్స చేయించాలని సూచిం చారు.లేకుంటే ఒకటి రెండు రోజుల్లో మృత్యు వాత పడే అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ వ్యాధిని అరికట్టేందుకు ప్రభుత్వం వాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపడుతోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మనోజ్,శివ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షాత్తు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తమ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు... ఇక 'దారి'ద్ర్యం తీరినట్లేనని ఆయా గ్రామస్తులు ఎంతో సంతోషించారు. అందుకు తగ్గట్టుగానే అధికారులు కూడా రోడ్లను అందంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. పర్యటన సమయంలో కొంత భాగం నిర్మించారు. మిగతా భాగాన్ని వదిలేయడంతో ఆ రోడ్లు ప్రస్తుతం అధ్వానపు బాటలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటనలు చేసినప్పటికీ రోడ్ల దుస్థితి మారకపోవడంపై స్థానిక ఆదివాసీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం పర్యటించినా

తీరని దారిద్ర్యం

కంకరరాక్షతో అధ్వానంగా ఉన్న కొత్తపాడేరు ఆర్‌లండ్‌టీ రోడ్డు

- పర్యటనకు ముందు హడావుడిగా పనులు
- ముగిసిన తరువాత పట్టించుకోని అధికారులు
- ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్రవాహనాలు
- నరకయాతన పడుతున్న ప్రయాణికులు
- పర్యాటకులకు తప్పని అవస్థలు

కోతకు గురైన ఓనూరు జంక్షన్ రోడ్డు

సాక్షి,పాడేరు: సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటించడంతో అధికారులు హడా వుడిగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. వారి పర్యటన ఎక్కడవరకూ ఉందో ఆ మేర మాత్రమే నిర్మించి, మిగతా భాగాన్ని నిధులు లేవనే సాకుతో గాలికి వదిలేశారు.ప్రస్తుతం ఈ అధ్వాన రోడ్లలో ప్రయా ణానికి ప్రజలు నరకయాతన పడుతున్నారు.

కొత్త పాడేరు ఆర్‌లండ్‌టీ రోడ్డు

సీఎం చంద్రబాబు గత ఏడాది ఆగస్టు 8వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడేరు మండలం వంజంగి ప్రాంతంలో పర్యటించారు. సీఎం రాకతో పాడేరు కాన్వెంట్ జంక్షన్ నుంచి కొత్త పాడేరు మీదుగా లగిశపల్లి హెలిపాడ్‌వంజంగి రోడ్డు అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకున్నారు. కొత్త పాడేరు జంక్షన్ నుంచి లగిశపల్లి వరకు మాత్రమే రోడ్డును అభివృద్ధి చేశారు.గొందూరు కాన్వెంట్ జం క్షన్ నుంచి కొత్తపాడేరు జంక్షన్ వరకు కిలోమీటరు రోడ్డును ఇరువైపులా వెడల్పు చేసి పనులు చేపట్టి, కంకరతో కూడిన క్రషర్ బుగ్గి పేసి మమ అనిపిం చారు. సీఎం పర్యటన ముగిసి 10 నెలలు కావ స్తున్నా ఇంతవరకు రోడ్డును అభివృద్ధి చేయకపోవ డంతో అధ్వానంగా మారింది.రోడ్డు అంచులు కోతకు గురవడంతో పాటు రోడ్డుపై రాళ్లు తేలడంతో వాహన రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారు. సీఎం చంద్రబాబు వర్యటించడంతో రోడ్డు అభివృద్ధి చెందుతుందని ఆశపడిన పాడేరు,లగిశపల్లి,వంజంగి పంచాయతీ ప్రజలకు నిరాశే మిగిలింది. రోడ్డును అభివృద్ధి చేయకపోవడంతో వంజంగి కొండను సం దర్శించేందుకు వచ్చిన పర్యాటకులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

సగం రోడ్డు అభివృద్ధి దారుణం

గత ఏడాది సీఎం చం ద్రబాబు పర్యటనతో సగం రోడ్డునే అభివృద్ధి చేయడం దారుణం.సీఎం పర్యట నతో గొందూరు కాన్వెంట్ జంక్షన్ నుంచి లగిశపల్లి వరకు ఉన్న ఆర్‌లం డ్‌టీ రోడ్డు పూర్తిగా అభివృద్ధి చేస్తారని ఆశ పడ్డాం. కొత్తపాడేరు వరకు కిలోమీటరు రోడ్డు అభివృద్ధిని పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం

-డి.పి.రంజిత్‌కుమార్, మాజీ వార్డు సభ్యుడు, కొత్తపాడేరు

క్రషర్ బుగ్గితో ప్రమాదాలు

కాఫీతోటల నుంచి ఓనూ రు జంక్షన్ రోడ్డు అభివృద్ధి క్రషర్ బుగ్గితో పరిమితమైం ది. ఈ రోడ్డులో బైక్‌లు నడపడానికి ఇబ్బందిగా ఉంది. క్రషర్ బుగ్గి కారణంగా జారిపడు తున్నాం.డిప్యూటీ సీఎం పవన్ పర్యటన ముగి యగానే ఈరోడ్డు అభివృద్ధిని పట్టించుకోక పోవడం దారుణం

-మర్రి కిరణ్, ఓనూరు గ్రామం, పాడేరు మండలం

ఓనూరు రోడ్డుదీ అదే గతి

పాడేరు హుట్‌లోని మోదకొండమ్మత ల్లి పాదాలు గుడి సమీపంలోని ఆర్‌లండ్‌టీ రోడ్డులోని కాఫీతోటల జంక్షన్ నుంచి మారు మూల ఓనూరుకు వెళ్లే పంచాయతీ రోడ్డు కూడా అధ్వానంగా ఉంది.ఉప ముఖ్యమం త్రి పవన్ కల్యాణ్ ఈఏడాది మార్చి 14న నం దిగడువ రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చా డు.అయితే ఆరోడ్డు ప్రారంభించాలంటే సుమారు 2కిలోమీటర్ల ఓనూరు జంక్షన్ వరకు ప్రయాణించాల్సి ఉంటుంది.ఉప ముఖ్యమంత్రి పర్యటనతో కాఫీతోటల నుం చి ఓనూరు జంక్షన్ రోడ్డును అభివృద్ధి చేస్తా మని ప్రకటించిన ఐటీడీఏ యంత్రాంగం ఇంజినీరింగ్‌శాఖలతో పని ప్రారంభించింది. క్రషర్ బుగ్గితో తాత్కాలికంగా అభివృద్ధి చేసింది. ఈరోడ్డును కూడా తారురోడ్డుగా అభివృద్ధి చేస్తామని అప్పట్లో అధికారులు ప్రకటించారు.క్రషర్ బుగ్గితో చదును చేసి, డిప్యూటీ సీఎం పవన్ పర్యటన ముగించిన అదేరోజు ఓనూరు రోడ్డు అభివృద్ధిని గాలికి వదిలేశారు.క్రషర్ బుగ్గిపై ప్రయాణి స్తున్న వాహనాలు జారిపోయి అదుపు తప్పు డుతండడంతో వాహన రోదపులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాడేరు మండలంలోని మోదాపల్లి,వంబ్లమామిడి పంచాయతీల ద్విచక్రవాహన రోదకులు నర కయాతన పడుతున్నారు. భారీ వర్షం కురిస్తే వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారిం దని గిరిజనులు వాపోతున్నారు.

క్రషర్ బుగ్గితో నిండిన ఓనూరు జంక్షన్ రోడ్డు

దెబ్బతిన్న కొత్తపాడేరు రోడ్డు అంచులు

ఉద్యోగులు అందుబాటులో లేకపోతే ఉపేక్షించేది లేదు

అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అరకులోయటౌన్(పాడేరురూరల్): సచివాలయ ఉద్యోగులు అందుబాటులో లేకపోయినా, సక్రమం గా విధులు నిర్వహించకపోయినా ఉపేక్షించేది లేదని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం హెచ్చ రించారు. అరకులోయ మండలం సీర్గం పంచాయ తీలో సోమవారం ఆయన వర్యటించారు. గ్రామ సచివాలయాన్ని సందర్శించి, రికార్డులు పరిశీలిం చారు. సెక్రటరీ వారం రోజుల నుంచి విధులకు హాజరుకావడం లేదని తెలుసుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న సెక్రటరీని తక్షణం సస్పెండ్ చేయాలని జిల్లా పంచాయతీరాజ్ అభివృద్ధి అధికారిని ఎమ్మెల్యే ఆదేశించారు. అనం తరం స్థానిక మండల పరిషత్ పాఠశాలను సంద ర్శించారు. పాఠశాల ఉపాధ్యాయుడు విధులకు దుమ్మాకొడుతున్నట్లు తెలుసుకుని ఆసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగులు విధులపట్ల ఇంకా నిర్ల క్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. కింది స్థాయి ఉద్యోగులు ఏవిధంగా విధులకు హాజరవు తున్నారో సంబంధిత అధికారులు పర్యవేక్షించడ పోవడంపై ఆసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో వైఎస్సార్‌సీపీ ఉమ్మడి విశాఖ ఎన్జీ సెల్ మాజీ అధ్యక్షుడు కమిడి అశోక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

ప్రత్యేక రైళ్లు పొడిగింపు

తాటిపెట్టపాలెం (విశాఖ): విశాఖప ట్నం-ఎస్ఎంవీటీ బెంగ ళూరు-విశాఖపట్నం, విశాఖపట్నం-షాలిమర్- విశాఖపట్నం మధ్య నడుస్తున్న స్పెషల్ రైళ్లు మరికొంత కాలం పొడి గించినట్లు సౌత్ కోస్ట్ రైల్వే పీఆర్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ వై.బాలాజి కిరణ్ తెలిపారు. విశాఖలో ప్రతీ మంగళవారం బయలుదేరే విశాఖపట్నం-షాలిమర్(08508) స్పెషల్ రైలు సెప్టెంబరు 29వ తేదీ వరకు, షాలిమర్‌లో ప్రతీ బుధవారం బయ లుదేరే షాలిమర్-విశాఖపట్నం (08507) స్పెషల్ సెప్టెంబరు 30వ తేదీ వరకు పొడిగించారు. విశా ఖలో ప్రతీ శుక్రవారం బయలుదేరే విశాఖపట్నం-ఎస్ఎంవీ బెంగళూరు(08581) వీక్లీ స్పెషల్ సెప్టెం బరు 25వ తేదీ వరకు, ఎస్ఎంవీ బెంగళూరులో ప్రతీ శనివారం బయలుదేరే ఎస్ఎంవీ బెంగళూ రు-విశాఖపట్నం (08581) వీక్లీ స్పెషల్ సెప్టెంబరు 26వ తేదీ వరకు పొడిగించారు.

నేటి నుంచి 'సర్'

సాక్షి, పాడేరు: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే(సర్) జి ల్లాలో మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. సర్వేకు సం బంధించిన ఎన్యుమరేషన్ ఫారాలు కలెక్టరేట్‌కు సకాలంలో చేరుకోకపోవడంతో బీఎల్‌వోలకు పంపిణీ చేయలేకపోయా రు.రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి సర్ ప్రారంభమైనప్పటికీ జిల్లాలోని పాడేరు,అరుకులోయ నియోజకవర్గాల్లో మాత్రం జరగలేదు. కలెక్టరేట్‌కు సోమవారం ఎన్యుమరేషన్ ఫారాలు చేరుకోవడంతో వాటిని రెండు నియోజకవర్గాల్లోని ఎన్నికల డీటీలకు కలెక్టరేట్ అధికారులు పంపిణీ చేశారు.వాటిని ఆయా మండలాల్లోని బీఎల్‌వోలకు సాయంత్రం నాటికి అందజేశారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో మంగళవారం నుం చి ఓటర్ల సమగ్ర సర్వేకు రెవెన్యూ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.అరకులోయ నియోజకవర్గంలో 2,48,665 మంది ఓటర్లు,పాడేరు నియోజకవర్గంలో 2,51,087 మంది ఓటర్లు ఉన్నారు.వైఎస్సార్‌సీపీతో పాటు పలు రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్ల సమక్షంలో బీఎల్‌వోలంతా ఓటర్ల సమగ్ర సర్వే జరపడంతో పాటు ఎన్యు మరేషన్ ఫారాలు ఓటర్లకు అందజేయ నున్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

JOBS URGENT
A Multinational Company
Needs for VIZAG Branch
1. Office Manager (Gulf Return) Min 5 Years Exp.
2. Admin Manager (Retd./VRS) Exp in Office.
Good Salary & Incentives
Cont : 98485 51846

ఇళ్ల బిల్లుల కోసం ఆందోళన

భారీ ర్యాలీ, ఎంపీడీవోతో కార్యాలయం ముట్టడి

ముంచంగిపుట్టు: పీఎం జనమన్,జనరల్ గృ హాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రం ముంచంగిపుట్టులో గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం లబ్ధిదా రులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. స్థానిక కల్యాణ మండపం నుంచి ఎంపీడీవో కార్యా లయం వరకు ర్యాలీగా వెళ్లి, ముట్టడించారు. అనంతరం పెద్ద ఎత్తున ధర్నా చేశారు.ఈ సం దర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షు డు గార్థదర్పులు ఎం.ఎం.శ్రీను, కె.సర్వయ్య మాట్లా డుతూ బిల్లులు చెల్లింపజేసకపోవడంతో లబ్ధిదా రులు ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నారని, మొం డిగోడలతో అసంపూర్తిగా నిర్మాణాలు నిలిచిపో డంతో తీవ్ర అవస్థలకు గురవుతున్నారని తెలిపారు. పీఎం జనమన్ గృహాలు మంజూరు చేసి రెండు సంవత్సరాలు అవుతున్నా అసంపూ ర్తిగా దర్శనం ఇస్తున్నాయని,ఒక పక్క రోజురో జుకు గృహ నిర్మాణ సామగ్రి ధరలు పెరుగుతు న్నాయని చెప్పారు. బిల్లుల మంజూరులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో గృహ లబ్ధిదారులు పడరాని పాట్లు పడుతున్నా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మ రూ. లక్ష రూపాన పెంచిన నగదును వెంటనే అందజే యాలని డిమాండ్ చేశారు. జనరల్ కేటగిరీలో ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించి, సర్వే చేసి ఏడాది అవుతున్నా నేటికీ ఒక గృహం కూడా మంజూరు చేయకపోవడం దారుణమ న్నారు. తక్షణమే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బకాయి బిల్లులు చెల్లించాలని, జనరల్ గృ హాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గృహం నిర్మాణ బిల్లులు, న మస్యలపై ఎంపీడీవో ధర్నారావు,హౌసింగ్ ఏఈ కృష్ణరావులకు వినతి పత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ నాయకుడు త్రినాథ్, మండల నాయ కులు నారాయణ, జీనబంధు, సీతారామ్, స ర్పంగోరావుదాడో, గణపతి, హౌసింగ్ లబ్ధిదా రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీడీవో ధర్నారావుకు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన సంఘం నేతలు

విభిన్న ప్రతిభావంతుల అర్జీలకు సత్వర పరిష్కారం

కలెక్టర్ నిశాంతి ఆదేశం

పాడేరు: విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల అర్జీలను తర్వితగతిన పరిష్కరించాలని కలె క్టర్ నిశాంతి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో సోమవారం కలెక్టరేట్‌లో స్పౌబిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమ వారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమం లో విభిన్న ప్రతిభావంతుల నుంచి కలెక్టర్ నిశాంతి 15 అర్జీలు స్వీకరించారు. అనం తరం పలువురు దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమణిశ్ శ్రీపూజ, ఐటీడీఏ పీవో ఆదిత్యవర్మ, ఇన్‌చార్జి డీఆర్వో లోకేశ్వరరావు, డీఎల్‌పీవో కుమార్, విభిన్న ప్రతిభావంతుల పరయోవృద్ధుల సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ కె.కవిత, పలువురు అధికా రులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల సైకిళ్లను అందజేస్తున్న కలెక్టర్ నిశాంతి

విభిన్న ప్రతిభావంతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ నిశాంతి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రైక్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

ఇ-వేలం ద్వారా మెషినరీ అమ్మకం (ప్రైవేటైజేషన్ ప్రకారం)

బుణగ్రహీత: రాడ్‌మాన్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.30-83-19/1, కలిక అర్హెచ్ కాలనీ, పద్మపూడి, విశాఖపట్నం - 530046. చిరునామా: రాడ్‌మాన్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రౌండ్ ఎనిసి ఫ్లోర్, 3 మరియు 4వ అంతస్తు, గంధవరం గ్రామం, రోదవరం మండలం, విశాఖపట్నం - 531036. శ్రీమతి సిరిపిశెట్టి లక్ష్మి దేవి, మేనేజింగ్ డైరెక్టర్ : రాడ్‌మాన్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, భర్త : శ్రీ సిరిపిశెట్టి పోతురాజు, డి.నెం.30-83-19/1, కలిక అర్హెచ్ కాలనీ, పద్మపూడి, విశాఖపట్నం - 530046. చిరునామా: శ్రీమతి సిరిపిశెట్టి లక్ష్మి దేవి, మేనేజింగ్ డైరెక్టర్ : రాడ్‌మాన్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, భర్త : శ్రీ సిరిపిశెట్టి పోతురాజు, గ్రౌండ్ ఎనిసి ఫ్లోర్, 3 మరియు 4వ అంతస్తు, గంధవరం గ్రామం, రోదవరం మండలం, విశాఖపట్నం - 531036. శ్రీ సిరిపిశెట్టి పోతురాజు, డైరెక్టర్ : రాడ్‌మాన్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, తండ్రి: లేటు ఎస్. అప్పన్న, డి.నెం.30-83-19/1, కలిక అర్హెచ్ కాలనీ, పద్మపూడి, విశాఖపట్నం - 530046. చిరునామా: శ్రీ సిరిపిశెట్టి పోతురాజు, డైరెక్టర్ : రాడ్‌మాన్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, తండ్రి : లేటు ఎస్. అప్పన్న, గ్రౌండ్ ఎనిసి ఫ్లోర్, 3 మరియు 4వ అంతస్తు, గంధవరం గ్రామం, రోదవరం మండలం, విశాఖపట్నం - 531036. శ్రీమతి సిరిపిశెట్టి లక్ష్మి దేవి, మేనేజింగ్ డైరెక్టర్ : రాడ్‌మాన్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, భర్త : శ్రీ సిరిపిశెట్టి పోతురాజు, డి.నెం.2-36ఎ, రామాలయం పేట, చోడవరం, రోదవరం మండలం, అనకాపల్లి జిల్లా. శ్రీ సిరిపిశెట్టి పోతురాజు, డైరెక్టర్ : రాడ్‌మాన్ అప్పరెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, తండ్రి : లేటు ఎస్. అప్పన్న, డి.నెం.2-36ఎ, రామాలయం పేట, చోడవరం, రోదవరం మండలం, అనకాపల్లి జిల్లా.

మెషినరీ వివరములు

క్ర.నెం.	అటాచ్‌ల వివరములు	నెం.
1	Eastman EC-3NL	1
2	Eastman 629"8" Straight Knife Cutting Machine	1
3	Hashima HP - 450 ms Fusing Press	1
4	Jack JK - 8560 WPL Sewing Machine with Complete set	2
5	Juki MS 1190MF - AA Sewing Machine with Complete set and std ace	1
6	Kansai DFB 1404 PSF Industrial Sewing Machine with Complete set and std	1
7	SGPB - 06 Duo Auto Seam Generator	1
8	SGVT 125 x 80 N Potable Vaccum Iron Table	4
9	ES - 300 Silver Star	2
10	ES - 300 Teflon Shoe	2
11	Juki DDL - 8100 EB - AAP Sewing Machines with Complete set	30
12	JUki DDL - 900 BSWBK - AA Sewing Machine with Complets set	2
13	Juki DLM5200ND-ACP Sewing Machine with Complete set	1
14	Juki M0616SDE430HE356SM05A/KE10A Sewing Machine with Complete set and std aces	2
15	Juki LK-1903BNSS301/MC672KNN-AA4 Sewing Machine with Complete set	1
16	Juki LBH-1790ANS/MC602KN Sewing Machine with Complete set and std acc	1
17	Juki LK - 1900BNSS000/MC672K NN-AA4 Sewing Machine with Complete set and std acc	1
18	Line Centre Table of size 8x2x2.5 ft.,	10
19	Stool Model ST 02 03 ft	42
20	Inspection Table 4x3x3 ft	2
21	Spreading Table 8.4" 1.8"09 mtr	1
22	END Line Checking Table	1
23	62.5 Kva KOEL Green DG Sets with acoustic enclouser Engine No:T4- 8907 - 1820514 Altmo: LBS3K18C40764 Kirloskar	1

రిజర్వు ధర : రూ.12,92,000/- ధరావత్తు : రూ.1,29,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 08-07-2026 సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

నియమ నిబంధనలు : 1) మెషినరీ ఖచ్చితంగా "ఎక్కడ ఎలా ఫస్టుది అక్కడ అలానే" మరియు "అక్కడ సమస్యలే ఆకే" అను పద్ధతిలో వేలం చేయబడును. 2) వింజర్ ధరకన్నా తక్కువ ధరకు మెషినరీ అమ్మబడదు. 3) విజయంచబడ్డవి పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్కణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించవి పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి నుండి వడ్డీ చెల్లించిన మెత్తమును కోల్పోవ్వడము. 4) బిడర్‌కిచేసే రుసుము (జిఎస్టి) అనగా శ్రమకు ధృవీకరితతో ఆధార్ కార్డు / ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాన్‌కార్డ్ ప్రూఫ్ కాపీ జతపరచవలసిన. ఇవి లేనిచో బిడ్డు తిరస్కరణకు గురికాగలదు. 5) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయబడు, రద్దు చేయబడు హక్కును బ్యాంకు వారికి అధికారం కలదు. 6) తేది. 16-06-2026 నుండి 07-07-2026 వరకు బ్యాంక్ పనివేళలలో మెషినరీ తనిఖీ చేసుకోగలరు. మెషినరీ తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 8099443378 & 9666900950. 7) అమ్మకం యొక్క సవరణలను నియంత్రణ కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో పెట్టబడినవి మరియు బిడ్డర్ వెబ్ పేజీలో. బిడ్డర్లు, ఇతరులు, వేలం యొక్క వివరములను మెరుగుగా చూడ గలరు పేర్కొన్న ప్రొపైర్డ్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & బోర్డ్ ప్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

తేదీ: 15-06-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- ఆస్తిస్థల అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SKIP